

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,19 ఆగస్టు 2025

8 పేజీలు


## వైసీపీ ది క్షమించరాని నేరం

**- అవాస్తవాలు, అర్థసత్యాలతో అసత్య ప్రచారం**

**- రాష్ట్ర జలవనరుల అభివృద్ధిశాఖ మంత్రి డా.నిమ్మల ధ్వజం**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర జలవనరుల అభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆయన కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల్లో లేనిపోని అనుమానాలు రేకెత్తిం చడం, ఆందోళనలు సృష్టించడం, భయభ్రాంతు లకు గురి చేస్తున్న వైసీపీ ది క్షమించరాని నేరం.అవాస్తవాలు, అర్థసత్యాలతో ప్రశాంత ప్రజా జీవనానికి కలిగించే వాళ్ళు ఎవరైనా సరే తీవ్ర నేరగాళ్ల కింద లెక్క.రాష్ట్రంలో ఐదేళ్లపాటు నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేసి అన్నదాతలకు అన్యాయం చేసిన క్షమించరాని చరిత్ర 'వైకాపా'ది .ఇరిగేషన్ ను గాలికి వదిలేసిన చేతకాని వైకాపా నేడు మొసలి కన్నీరు కారుస్తూ. కాఫర్ డ్యామ్‌కు గని పడింది. బెజవాడ మునిగిపోతుంది. తుంగభద్ర గేట్లు కొట్టుకుపోతాయి వంటి లేని పోనీ తప్పుడు ప్రచారం చేయడం. ప్రజలను

- తరువాయి 2లో..

# 25 నుండి స్మార్ట్ రేషన్ కార్డులు

**- స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకానికి మంచి స్పందన - రైతంగానికి ఉపయోగపడే అంశాలపై రాజీ ప్రసక్తే లేదు**

**- డిఆర్‌సి సమావేశం అనంతరం పాత్రికేయులతో మాట్లాడిన మంత్రులు నాదెండ్ల ,పార్థసారథి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో స్మార్ట్ రేషన్‌కార్డులను ఈ నెల 25 నుండి లబ్దిదారులకు పంపిణీచేస్తామని పౌరసరఫరాలశాఖ మంత్రి, ఏలూరు జిల్లా ఇన్‌ఛార్జ్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఏలూరు కలెక్టరేట్‌లో సోమవారం సాయంత్రం జరిగిన డీఆర్‌సిసమీక్షా సమావేశానంతరం రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధితో కలిసి జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడారు. డిఆర్‌సి సమావేశంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి,శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య(చంటి), చింతమనేని ప్రభాకర్, డా.కామినేని శ్రీనివాస్, సొంగా రోషన్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, చిర్రి బాలరాజు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పాల్గొన్నారన్నారు. ఆయా నియోజకవర్గాల శాసన సభ్యులు లేవనేత్తిన పలు అంశాలు, సమస్యలపై కూలంకుషంగా చర్చించామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహార్ మాట్లాడుతూ జిల్లాలో 8,550 కొత్త రేషన్




కార్డులు జారీ చేశామన్నారు,ఈసంఖ్యతో కలుపుకుంటే ప్రస్తుతం జిల్లాలో 6 లక్షల 18వేల 864 మందికి కొత్త స్మార్ట్ కార్డులు అందించబోతున్నా మన్నారు. 17 లక్షల 43 వేల మంది లబ్దిదారులుగా గుర్తించామన్నారు. ప్రభుత్వ కొత్క ఆలోచనలు రూపొందించిన స్మార్ట్ కార్డులను వీరందరికీ 25వ తేదీ నుండి ఎటిఎంకార్డు సైజులో వుండే రేషన్‌కార్డులు అందజేస్తామని మంత్రి చెప్పారు. జిల్లా సమీక్షా

- తరువాయి 2లో..

## రూ.70 కోట్లతో నూజివీడు నియోజకవర్గం అభివృద్ధి





**- మంత్రి కొలుసు పార్ధసారధి వెల్లడి**

**- ఆగిరిపల్లిలో రూ.83.14లక్షల పనులకు ప్రారంభోత్సవం**

**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ఆగిరిపల్లి గ్రామంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రగృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి ప్రారంభించారు.మంత్రి సుమారు రూ.42లక్షలతో గ్రామసచివాలయం,సుమారు,రూ.23.94లక్షలతో రైతు భరోసా కేంద్రం,సుమారు,రూ.17.20లక్షలతో సి,సి,రోడ్లను ప్రారంభిం చారు. అనంతరం ఆగిరిపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సభలో మంత్రి మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాలు గడపగడపకు చేరి నిరుపేద, మధ్య తరగతి ప్రజలు చిరునవ్వులు చిందిస్తున్నా

- తరువాయి 2లో..

## వంగూరులో ఎల్వి ప్రసాద్ నేత్ర సంరక్షణ కేంద్రానికి భూమి పూజ

**- మాజీ ఐఏఎస్ అధికారులు కాసరనేని రాజు,దమయంతి దంపతులకు అభినందనలు**







**పెదవేగి,మేజర్‌న్యూస్ :** పెదవేగి మండలం వంగూరు గ్రామంలో ప్రఖ్యాత ఎల్.విప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో నేత్ర సంరక్షణా కేంద్రానికిసోమవారం భూమిపూజ కార్యక్రమం జరిగింది.నేత్ర సంరక్షణా కేంద్రం నిర్మించడానికి కావాల్సిన దాదాపు రూ.10కోట్ల రూపాయల విలువగల భూమిని ,రూ.2కోట్ల రూపాయల నగదును మాజీ ఐఏఎస్ అధికారులు కాసరనేని రాజు,దమయంతి దంపతులు విరాళంగా అందజేశారు.వారినిఎమ్మెల్యేచింతమనేని ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు. నూతనంగా నిర్మించనున్న నేత్ర సంరక్షణ కేంద్రానికి 'కాసరనేని గోపాలకృష్ణయ్య ప్రాంగణం – కాసరనేని పరిపూర్ణ లక్ష్మీ నేత్ర సంరక్షణా కేంద్రం గా నామకరణం చేశారు. ఐ కేర్ సెంటర్ కు అప్రోచ్ రోడ్డు కోసం భూమిని విరాళంగా ఇచ్చిన కాసరనేని సాగర్ ని, ఆసుపత్రి నిర్మాణానికి రూ.కోట్ల రూపాయల

- తరువాయి 2లో..







# రూ.70 కోట్లతో నూజివీడు నియోజకవర్గం అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

రన్నారు.రాష్ట్రంలో పేదరికాన్ని పారద్రోలేలా మార్గదర్శకుల సహకారంతో పి-4 ను అమలు చేస్తున్నామన్నారు.ప్రతి రైతుకు రూ20 వేలు సాయాన్ని అందజేస్తున్న కూటమి ప్రభుత్వం ఆగస్టు 15వ తేది నుండి మహిళ లకు ఉచిత బసు అందించా మన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది జరిగిన అభివృద్ధి సంక్షేమం చూసి పులివెందుల ప్రజలు ఓట్లు వేసారన్నారు.గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేస్తే నేడు పరిపాలన దక్షత గల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి, సుపరిపాలనఅందిస్తున్నారన్నారు.గత ప్రభుత్వం రూ 10 లక్షలు కొట్లు అప్పుచేసి,ప్రతి వాడి నెత్తిన రూ.2.50 లక్షలు అప్పులు పెట్టి వెళ్ళారని అన్నారు.

కుటుంబ పెద్దగా కుటుంబాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి ఎన్ని ఇబ్బందులు పడతామో,రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్ళటానికి ఎన్నో ఇబ్బందులు ఉంటాయని అన్నారు.గత ప్రభుత్వంలో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లిపోయారని, కూటమి ప్రభుత్వంలో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు మన రాష్ట్రానికి తరలి వస్తున్నారని, రూ6లక్షలు 50 వేలు కోట్లు పెట్టుబడులు వచ్చాయని అన్నారు.ఆగిరిపల్లిలో చిరు వ్యాపార స్తులకు ఋణాలు ఇస్తే దానికి గ్యారంటీ నేను అన్న వుంటానని, గత ప్రభుత్వం చేసిన తప్పిదంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, రీసర్వేలో అన్నీ తప్పులు జరిగాయన్నారు.

గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే వలన అనేకమంది రైతులు భూములు చెరువు,పోరంభోకు భూమిగా నమోదు కావడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారనిదుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి భార్గవి, గ్రామ సర్పంచి చౌటుపల్లి లక్ష్మీ విక్టర్ బాబు,మండల టిడిపి అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, ప్రధాన కార్యదర్శి కొల్లివర సాంబశివరావు,ఎస్ ఎస్ బాబు, మదుపల్లి గోపాల్,నెరుసు సతీష్, పామర్తి నరసింహారావు, యండూరు ప్రణీత్, ఆరేపల్లి శ్రీనివాసరావు, మండవ రామకృష్ణ ప్రసాద్, దొండపాటి ఏసుబాబు, పల్లగాని గంగాధర్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంగూరులో ఎల్వి ప్రసాద్ నేత్ర సంరక్షణ కేంద్రానికి భూమి పూజ

మొదటిపేజీ తరువాయి

విరాళం అందించిన వాణి శ్రీరామ్‌ని, రూ.కోటి రూపాయల విరాళం ప్రకటించిన రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావుకి, మరో కోటి రూపాయల విరాళం ప్రకటించిన రామారావుని సహా నిర్మాణానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యంగా దెందులూరు నియోజకవర్గంలో ఐ కేర్ సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు పేద ప్రజలకు కంటి సమస్యల నివారణకు, చికిత్సకు, హోం కేర్ సేవలకు, అంధత్వ నిర్మూలనకు, అంధుల జీవనోపాధికి ప్రత్యేక శిక్షణ ఇవ్వటానికి ముందుకు వచ్చి ఐ కేర్ సెంటర్ బాధ్యతలు చేపట్టిన ప్రపంచ ప్రఖ్యాత కంటి వైద్యుల సేవా సంస్థ ఎల్.వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారికి, కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ఛైర్మన్ డాక్టర్.ప్రశాంత్ గార్గ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి,మాజీ ఎంపీ జేడీ.శీలం, జార్ఖండ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కే.రాజు,ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి),తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ,విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ,ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, దెందులూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గారపాటి రామ సీత,ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ పెద్ది బోయిన శివప్రసాద్ , సహా పలువురు ప్రజాప్రతినిధులు, ఎల్.వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు,పలువురు డాక్టర్లు, కూటమి నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జీలకర్రగూడెం సొసైటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



చింతలపూడి,మేజర్ న్యూస్ : జీలకర్రగూడెం శ్రీ ధర్మలింగేశ్వర విశాల సహకార పరపతి సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారమహోత్సవానికి స్థానిక శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ హాజరయ్యారు.మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ కృష్ణ చైర్మన్‌గా నియమితులైన రేగుంట సురేష్ ని కమిటీ సభ్యులైన కాలతోటి బాబురావు,నరడాల పుల్లయ్యను అభినందించిన ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు.

## వరదల నేపథ్యంలో కంట్రోల్ రూమ్ నెంబర్లు

ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లాలో భారీ వర్షాలు, గోదావరి వరదల నేపథ్యంలో ఏలూరు కలెక్టరేట్‌లో 1800-233-1077,94910 41419 ఫోన్ నెంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఆఫీస్‌లో కంట్రోల్ రూమ్ : ఫోన్ నెంబర్ 83092 69056

నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ : 08656-232717

# మద్దాయిగుంట మోడల్ స్కూల్‌కి రూ.15వేల విలువైన బీరువా బహుకరణ





నూజివీడు,మేజర్ న్యూస్ : మర్రిబంధం గ్రామానికి చెందిన పూషాడపు శ్రీనివాసరావు సేవా హృదయంతో మద్దాయిగుంట మోడల్ ప్రైమరీ స్కూల్ కి రూ.15వేలు విలువచేసే బీరువాను బహుకరించారు. పాఠశాలలో వసతులు లేవని గ్రహించిన స్థానిక టిడిపి నాయకులు తిరుమరెడ్డి నాగరాజు సంధాన కర్త ద్వారా ఈ బీరువాను పాఠశాల కి సమకూర్చారు. ఈ సందర్భంగా మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం తొమ్మండ్రు యువరాజు జడ్‌పి హెచ్ఎస్ మద్దయికుంట హెచ్ఎం దారపురెడ్డి భాస్కర్ రావు ఆధ్వర్యంలో పాఠశాలకు ఆర్థిక సహకారం అందించి బీరువాను బహుకరించిన పూషాడపు శ్రీనివాసరావు ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ హెచ్.ఎం యువరాజు మాట్లాడుతూ గ్రామ నాయకులు శ్రేయోభిలాషులు నిస్వార్థ సేవ భావంతో పాఠశాల అభివృద్ధికి చేయూత అందించడం మరువలేమని కొనియాడారు.

జడ్పీ.హెచ్.ఎస్ మద్దాయి కుంట హెచ్.ఎం డి.భాస్కర్ రావు మాట్లాడుతూ శ్రీనివాసరావు గ్రామం పట్ల నిబద్ధతతో సేవ చేస్తూ,జన్మ భూమి రుణం కొంత తీర్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వి.లక్ష్మి ,గ్రామ ఎం.పీ.టీ.సీ పి.కళావతి,గ్రామ టిడిపి నాయకులు టి.నాగరాజు,పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఆవిర్నేని.పద్మకర్ రావు, గ్రామ జనసేన నాయకులు ఆనంద్,గ్రామ పెద్దలు రమేష్ ,పాఠశాల ఉపాధ్యాయులు పి.నాగేంద్ర రావు,కె.నవ్య ,దానియల్ ,ఎ.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ది క్షమించరాని నేరం

మొదటిపేజీ తరువాయి

భయాందోళన చేయడంకాక మరిఏమిటి?రాజకీయ ముసుగులో వారు చేస్తున్న విష ప్రచారంలో వీసమెత్తైనా వాస్తవం లేదు. సమర్థ కూటమి ప్రభుత్వానికి రోజురోజుకీ జనాల్లో పెరుగుతున్న ఆదరణ,చూసి తట్టుకోలేకపోతున్నారు కాపర్ డ్యామ్ పైనున్న రోడ్డుకి చిన్నపాటి గండి పడితే.కాపర్ డ్యాంకి మట్టి జారితే పడ్డట్టు ప్రచారం చేయడం అంటే వారి విష ప్రచారం ప్రజలు అర్థం చేసుకోవాలి. అలాగే కొండవీటి వాగు, అమరావతి మునిగిపోవడం, బెజవాడ మునిగిపోతుందని ప్రచారం చేయడం. ఇవన్నీ పచ్చి అబద్దాలు. అమరావతికి వచ్చిన నీటిని ప్రకాశం బ్యారేజీకి మళ్లించడం జరిగింది కానీ ఏ కాలువలోకి వదల్లేదు.అందుచేత అమరావతి మళ్లింపు నీటితో పొన్నూరు మునిగింది అన్నది పూర్తిగా సత్య దూరం.2019-24 మధ్య కరకట్ట విస్తరణ ప్రణాళికలో భాగంగా ఈ రెగ్యులేటర్ పునర్నిర్మాణం చేయవలసి ఉన్నప్పటికీ, ఆ పనిని గత ప్రభుత్వం పూర్తి చేయలేదు. వారు చేసిన పాపాలను వరుసగా మనం ప్రక్షాళన చేసుకుంటూ వెళుతున్నాం.

అమరావతిపై అక్కసుతోనే అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. కరకట్ట ప్రాజెక్టు కష్టంతో ఆపేశారు. కొండవీటి వాగు వరదను ప్రస్తుతం 5-6 పంపుల ద్వారా రోజుకు 2000 క్యూసెక్కుల సామర్థ్యంతో ప్రకాశం బ్యారేజీకి ఎత్తిపోస్తు న్నారు.మరో మూడు 3000 క్యూసెక్కుల వరద వచ్చినా, అన్ని పంపులను నడిపి పూర్తిగా నియంత్రించే ఏర్పాట్లు పక్కాగా చేశాం. ఎటువంటి ప్రమాదమూ లేదు ప్రజలు అర్థం చేసుకోవాలని మనవి.కరకట్ట పునర్నిర్మాణంలో భాగంగా రెగ్యులేటరను నిర్మిస్తాం.తుంగభద్ర ప్రాజెక్టు 3గేట్ల మార్పిడి పనులకు రూ 52 కోట్లు పరిపాలన అనుమతి ఇచ్చి టెండర్ల ద్వారా ఏజెన్సీకి పనులు అప్పగించాము.అప్పటివరకు భద్రతా చర్యలలో భాగంగా, 80 టి.యం. సి ల వరకు మాత్రమే నిల్వ చేయాలని తుంగభద్ర బోర్డు నిర్ణయం తీసుకుంది.వర్షాకాలానికి ముందు సాధారణ పరిశీలనలో 7 గేట్ల ఆపరేషన్‌లో స్వల్ప ఇబ్బందులు గమనించి పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. అందువల్ల ఆయకట్టు భూములకు నీటి సరఫరా విషయంలో ఖరీఫ్‌కు ఎటువంటి అంతరాయం ఉండదు.తుంగభద్ర ప్రాజెక్టుకు ప్రమాదం వంటి వార్తలు పూర్తిగా నిరాధారం అని నిమ్మల పేర్కొన్నారు.

# 25 నుండి స్మార్ట్ రేషన్ కార్డులు

మొదటిపేజీ తరువాయి

సమావేశంలో పలు అంశాలను ముఖ్యంగా రైతాంగ విషయం చర్చించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ కింద ఏ విధంగా లబ్ది చేకూరింది అనే విషయంతో పాటు లోటుపాట్లు ఉన్నట్లయితే ఈ నెల 20వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని నాదెండ్ల అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద నమోదు కాని రైతులు ఎవరైనా ఉంటే వారికి మరోసారి అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో రైతాంగానికి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఏలూరు జిల్లాలో యూరియా,డీఏపీ కొరత ఎక్కడా లేదన్నారు.కొరతవుంటే దానికి తగినట్లుగా మరిన్ని ర్యాక్ లు రప్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. రైతాంగానికి ఉపయోగపడే అంశాలపై రాజీ పడే ప్రసక్తి లేదని మంత్రి స్పష్టం చేశారు.కలెక్టర్ ప్రతి నియోజకవర్గంలోవున్న గ్యాప్ అనాలిసిస్ రిపోర్టు సమర్పించారని ,వాటిపై లోతుగా సమీక్షా జరిపామని ఆరిపోర్టు ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించామన్నారు.

ఎక్కడైతే త్రాగునీటి, విద్యుత్, గృహనిర్మాణ తదితర సమస్యలు ఉన్నాయో వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామ న్నారు.సూపర్ సిక్స్‌లో భాగంగా స్త్రీ శక్తి ఉచిత బస్ పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. దీనికి మంచి స్పందన వచ్చిందన్నారు. ఆదివారం సాయంత్రానికి 49 శాతం మహిళలు ఈ పథకాన్ని వినియోగించు కున్నారన్నారు. ఇప్పటి వరకు 71,664 మంది మహిళలు స్త్రీ శక్తి పథకం కింద ఉచితంగా ప్రయాణించారని ఆయన చెప్పారు. స్త్రీశక్తి పథకం విషయంలో కొన్ని తెలంగాణ 10 సర్వీసులు గుర్తించారని ఆయన తెలిపారు. ఈ విషయంలో కమ్యూనికేషన్ గ్యాప్ ఉందని ఆర్టీసీ ఆర్ఎం చెప్పారని వివరించారు. దీన్ని రేపటికల్లా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గోదావరి వరద వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యతో చిన్న వయసులోనే ఉద్యోగాలు






**– స్వర్ణాంధ్ర అధినేతలు కె.వి.సత్యనారాయణ, కొండవీటి త్రినాద్,అడ్డాల శ్రీహరి**

**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** పాలిటెక్నిక్ విద్యాభ్యాసం చేయడం వల్ల చిన్న వయసులోనే ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడవచ్చని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యాసంస్థల చైర్మన్ కేవీ సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరిలు అన్నారు. సోమవారం మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో పాలిటెక్ని ఓరి యంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపాల్ కిరణ్ మయి అధ్యక్షత వహించారు. సభలో చైర్మన్ కె.వి సత్యనారాయణ మాట్లాడుతూ 18 సంవత్సరాల పూర్తయ్యేసరికి పాలిటెక్నిక్ చదివిన ఎంతోమందికి ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలన్నారు.

కోశాధికారి కొండవీటి త్రినాథ్ మాట్లాడుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ వయసులో స్థిరపడేందుకు వ్యూహరచన చేసుకొని ప్రయాణం చేస్తే విజయం సాధిస్తారన్నారు. ఇప్పటికే స్వర్ణాంధ్ర విద్యా సంస్థల్లో పాలిటెక్నిక్ చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగాలలో స్థిరపడ్డారన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ఆధునిక టెక్నాలజీని అనుసంధానం చేసుకొని విద్యాభ్యాసం చేయాలని డైరెక్టర్ అడ్డాల శ్రీహరి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ పెరిగిందని,ఈ పోటీలో నిలవాలంటే ఏకాగ్రత, పట్టుదల అవసరం అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గోపీచంద్ తదితరులు మాట్లాడారు. అనంతరం పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు నివాళులు



**పాలకోడెరు, మేజర్ న్యూస్:** పాలకోడేరు గ్రామం స్థానిక పురాణా దిమ్మ సెంటర్ పాపన్న గౌడ్ విగ్రహం వద్ద సోమవారం తొలి బహుజన వీరుడు, సాహస సూర్యుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుక గౌడ అధ్యక్షులు కారింకి సాయిబాబు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ముందుగా సంఘ పెద్దలు పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పాపన్న గౌడ్ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే బహుజనులందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి ఆత్మగౌరవానికీ , ధీరత్వానికి ప్రతీకగా నిలిచి, రాజకీయ సామాజిక సమానత్వం కోసం కృషి చేసి, కుల మత వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని ఆనాటి కాలంలోనే పోరాడిన యోధుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు అంగర సుబ్బారావు, అత్తిలి వెంకటేశ్వరరావు పండు, అధ్యక్షులు కారింకి సాయిబాబు, కారింకి వెంకట సత్యనారాయణ డాక్టర్ విగ్రహదాత మాన్యం తేజ గౌడ్, కార్యదర్శి బెజవాడ సుబ్బారావు,యిర్రింకి సురేష్ స్వామి, కారింకి రామకృష్ణ, కట్టా చంటి, బొర్రా వినయ్, మేక వాసు,తొంటా చంద్రం, సిద్దగని రాము, చిటికెన సోమయ్య, తొంటా పెద్ద సత్యనారాయణ,మిద్దె శీను,మాధు పెద్దిరాజు, సిరి ల్యాబ్ కట్టా సత్యనారాయణ, అంగర నాగబాబు, అంగర రమేష్, మట్టా సుబ్రహ్మణ్యం, అంగర ఆంజనేయులు ఐ.గిరి సత్య వర్ధన్ గౌడ్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కొల్లేరులో గేదెలు మేపడానికి వెళ్ళిన వ్యక్తి మృతి



కైకలూరు,మేజర్ న్యూస్: కొల్లేరులో గేదెలు మేపడానికి వెళ్ళిన వ్యక్తి నీట మునిగి మృతి చెందాడు. పైడిచింతపాడు గ్రామానికి చెందిన నోరు రామారావు (38) స్థానికంగా కూలి పనులు చేస్తూ జీవిస్తున్నాడు. ఆదివారం గేదెలు మేపడానికి కొల్లేరులోకి వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు సోమవారం ఉదయం కొల్లేరులో శవమై దొరికాడు. అతను వికలాంగుడు కావడంతో నేట మునిగి మృతి చెంది ఉంటాడని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఘటన స్థలంలో వివరాలు సేకరిస్తున్నారు.

# నీటి ముంపునకు వరిలో తీసుకోవలసిన మెళకువలు



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** ప్రస్తుత ఆగష్టు మాసంలో కురుస్తున్న అధిక వర్షాలకు పల్లపు ప్రాంతాలలో వరి పంట ఊడ్చిన దశ నుండి పిలకలు దశలో నీట ముంపుకు గురికావడం జరిగింది. ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసిన ఎం.టి.యు 1318, స్వర్ణ , సంపద స్వర్ణ, ఎం.టి.యు 1061, ఎం.టి.యు 1064 రకాలు ఐదు రోజుల వరకు ముంపును తట్టుకుంటాయి అని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మారుటేరు డా.ఎం.గిరిజా రాణి,ప్రధాన శాస్త్రవేత్త (వరి), డా.టి.శ్రీనివాస్, సహ పరిశోధనా సంచాలకులు అన్నారు, పంట ఊడ్చిన వెంటనే నీట మునిగి మొక్కలు చనిపోయిన ఎడల మనేదలు వేసుకోవాలి నారుమడి లేక ఎద పద్దతిలో విత్తిన పొలం నీట మునిగితే నారుమడిలో విత్తనం చల్లిన వెంటనే మూడు కన్నా ఎక్కువ నీట మునిగితే మొలక శాతం గణనీయంగా తగ్గుతుంది. వీలైనంత త్వరగా మడిలోనుండి నీరు బయటకు తీసి వేసి పొలం ఆరగట్టాలి. నారుమడి పూర్తిగా దెబ్బతిన్న ఎడల అందుబాటులో ఉన్న స్వల్పకాలిక రకాలతో మరలా తిరిగి విత్తుకోవాలి. విత్తిన 7 నుండి 30 రోజుల మధ్యలో నారు 5 రోజుల కన్నా ఎక్కువ మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉంది. కనుక నీట మునిగిన నారు మడి నుండి వీలైనంత తొందరగా నీటిని బయటకు తీసివేసి, తర్వాత 5 సెంట్ల నారుమడికి 1.0 కిలోల యూరియా 1.0 కిలో పొటాష్ వేసుకోవాలని తెలిపారు.

## గోదావరి పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం గోదావరి నదిలో వరద ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలు ఎవరూ కూడా గోదావరి దగ్గరకు స్థానాలకు వెళ్లకూడదని పడవలపై చేపల వేటకు కానీ ఇతర ఏ పనులకు కూడా గోదావరి చుట్టుపక్కలకు వెళ్లకుండా ఉంటూ అధికారులకు సహకరించాలని ముఖ్యంగా గో మ్ముగూడెం సీతారాంపురం దాచారం బెస్తగూడెం ఉప్పరమద్దిగట్ల అరవాయిపల్లి ఇలా మరికొన్ని లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఏడు వారాల సప్త ప్రదక్షిణలలో వేలాదిగా పాల్గొన్న భక్తులు





**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పట్టణంలో వేంచేసియున్న శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము నందు సోమవారం ఏడు వారాల సప్త ప్రదక్షిణాలలో పాల్గొన్న భక్తులు సుమారు 2500 మంది ప్రదక్షణ చేశారు, ప్రసాదాలు పంపిణీకి భక్తులకు ఇబ్బంది లేకుండా తగు ఏర్పాట్లు చేశారు, ఆలయ సూపర్డెంట్ పి వాసు ఆలయ ప్రధాన అర్చకులు కిష్టప్ప అర్చకులు వీరబాబు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో జరిగింది.

## బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎందరో జీవితాల్లో వెలుగునిచ్చిన మెగాస్టార్

**ఏలూరు,మేజర్ న్యూస్ :** బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎందరో జీవితాల్లో వెలుగునిచ్చిన మెగాస్టార్ చిరంజీవి ఆశయాలను అభిమానులు ముందుకు తీసుకువెళ్లాలని నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు. మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా ఏలూరులోని మెగాస్టార్ అభిమానులు వారోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా సోమవారం పవర్ పేట శివాలయంలో నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు ఆధ్వర్యంలో అభిషేక కార్యక్రమాలు,ప్రసాద వితరణ జరిగింది.

ఈ సందర్భంగా ఎస్ఎంఆర్ మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి నిండు నూరేళుఆయురారోగ్యాలతో ఉండాలన్నారు ఆయన చేస్తున్న సేవలను అభిమానులు ముందుకు తీసుకెళ్లాలన్నారు. బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎందరో జీవితాల్లో వెలుగులు నింపారన్నారు, మెగాస్టార్ చిరంజీవి ఒక వ్యక్తి కాదు వ్యవస్థ అన్నారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ అభిమాన సంఘం నాయకులు గౌరవ అధ్యక్షులు మారం హనుమంతరావు,అధ్యక్షులు శానం రామకృష్ణ, కరణం లోకేష్ (బన్నీ),ఈదుపల్లి పల్లి పవన్,పి.జగన్,లొట్టి రమేష్,పండు తదితరులు ఉన్నారు.

# తీర ప్రాంత ప్రజలకు నాణ్యమైన విద్య కోసం గొప్ప విద్యాసంస్థ ఏర్పాటు





**– పేరుపాలెంలో ప్రారంభించిన కేంద్ర మంత్రి వర్మ, జిల్లా కలెక్టర్ నాగరాణి**

**– వ్యవస్థాపకులు గన్నాబత్తుల వెంకటప్రసాద్ నందిని దంపతులకు ప్రశంసలు**

**మొగల్తూరు,మేజర్‌న్యూస్:** తీర ప్రాంతం ప్రజలకు నాణ్యమైన విద్యను అందించాలని పేరుపాలెం గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున విద్యా సంస్థను స్థాపించడం గొప్ప విషయమని కేంద్ర భారీ ఉక్కు గనుల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు సోమవారంమొగల్తూరు మండలంలోని పేరుపాలెం సౌత్ గ్రామంలో గన్నాబత్తుల వెంకటప్రసాద్, నందిని విద్యారణ్య భారతీయ విద్యా కేంద్రం ఇంగ్లీష్ మీడియం సిబిఎస్ఇ సిలబస్ నూతన భవనం ప్రారంభోత్సవమునకు కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యారణ్య ఆవరణలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి,వినాయక విగ్రహాలకు పూలమాలలు వేసి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం 2.30 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 10 కోట్ల వ్యయంతో నిర్మించిన 30 తరగతి గదుల స్కూల్ భవనమును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. మారుమూల ప్రాంతంలో అన్ని హంగులతో ఇంత చక్కటి సదుపాయాలతో నిర్మించిన స్కూలులో మంచి క్వాలిటీతో కూడిన విద్యను పిల్లలకు నేర్పాలని టీచర్స్‌తో అన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ పేరుపాలెంలో ఇంత పెద్ద ఎత్తున విద్యాసంస్థను నిర్మించి నరసాపురం ప్రాంతం ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన గన్నబత్తుల వెంకట ప్రసాద్, నందిని వారి కుటుంబ సభ్యులుకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంతం వాసులు కానప్పటికీ సమాజం కొరకు ఏమైనా చేయాలని భావనతో గన్న బత్తుల వెంకటప్రసాద్ నందిని దంపతులు పేరుపాలెం లో నివాసం ఏర్పాటు చేసుకుని భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేటట్టు చక్కటి విద్యాసంస్థను నిర్మించి భారత దేశంలో అనేక చోట్ల విద్య కేంద్రాలను నిర్వహిస్తున్న భారతీయ విద్యా కేంద్రం నాకు అప్పగించటం జరిగిందని కేంద్ర ఉక్కు గనుల భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలో బడుగు బలహీన వర్గాలు ప్రజలు మత్స్యకారులు నివసించే మారుమూల ప్రాంతమైన పేరుపాలెం గ్రామంలో పిల్లలకు మంచి విద్యను అందించాలనే సంకల్పంతో ముందుకు వచ్చి అన్ని సౌకర్యాలుతో కూడిన మంచి స్కూలును నిర్మించిన గన్నాబత్తుల వెంకటప్రసాద్ నందిని దంపతులు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని సదుపాయాలతో నిర్మించిన చక్కటి స్కూలులో పిల్లలకు మంచి క్వాలిటీతో కూడిన విద్యను అందించాలని టీచర్స్ కు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. ఈ ప్రాంతం ప్రజలు అవకాశంను సద్వినియోగం చేసుకుని పిల్లలను మంచిగా చదివించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.గోన్న బత్తుల వెంకట ప్రసాద్,నందిని దంపతులు వారి కుటుంబ సభ్యులు గొన్న బత్తుల పునీత్, అర్చన, రక్షిత్, సాయి ప్రియ,భారతీయ విద్యా కేంద్రం.యాజమాన్యం,తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల చట్ట పరమైన కనీస కోర్కెలను ప్రభుత్వం తీర్చాలి



**– పెనుమంత్ర,మేజర్ న్యూస్ :** వృద్ధుల చట్ట పరమైన కనీస కోర్కెలను ప్రభుత్వం తీర్చి, అమలు చేయాలని కోరుతూ మండల తహసీల్దార్ వై.రవికుమార్,ఎస్.ఐ.కె.స్వామికు స్థానిక మండల స్థాయి సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం ఇక్కడ అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుపడాల జగన్నాధ రెడ్డి,చిర్ల నరసింహారెడ్డి,ట్రెజరర్ కొత్త సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ పట్ల ప్రేమ, దయ, అనురాగం ప్రదర్శించి, అన్ని రకాలుగా ఆదుకోవాలని చేసిన చట్టాలు అమలు చేయాలని కోరారు. ఇవే వినతి పత్రాలను జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీలకు సమర్పించడం జరిగిందని తెలిపారు.

# రైతులను ఆదుకునేందుకు కృషి

**– ముత్యాలపల్లి నుండి అన్నదాన సుఖీభవన విజయోత్సవ ర్యాలీ**




**మొగల్తూరు, నరసాపురం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ , రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ విభాగం సలహదారు ఎంఏ షరీఫ్ తెలిపారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకంలో కేంద్ర, రాష్ట్ర బాగస్వామ్యంతో రైతులకు తొలివిడతగా రూ.7వేలు అందిం చిన సహాయాన్ని పురస్కరించుకుని సోమవారం మండలంలోని ముత్యాలపల్లి నుండి విజయోత్సవ ర్యాలీని నాయకులు ప్రారంబించారు. సుమారు 150 ట్రాక్టర్లతో మొగల్తూరు ,రామన్నపాలెం, పసలదీవి, తూర్పు తాళ్ళు, చామకూరీ పాలెం,మోడీ, ఎల్బీ చర్ల, సారవ,లక్ష్మేనేశ్వరం మీదుగా నరసాపురం పట్టణ అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది.కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో 11,967 మంది రైతులకు సబం దించి రూ.8కోట్ల 80లక్షల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో రైతులను ఆదుకునే విధంగా మరిన్ని విస్తృతమైన పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీ కృష్ణ, నాయకులు గుబ్బల నాగరాజు, కోటిపల్లి వెంకటేశ్వరరావు ,ఆకన చంద్రశేఖర్, మైల వసంతరావు, వలవల నాని, దేశినీడి గంగాధర్,వాతాడి కనకరాజు, బందెల రవీంద్ర ,పాలా రాంబాబు,బొల్లా చంటి,నిప్పులేటి తారక రామారావు, పోలిశెట్టి నళిని, తోట అరుణ,కొప్పాడి కృష్ణవేణి,ముక్కు పుల్లయ్య నాయుడు,లక్కు బాబి,బోణం సర్వింహరావు, ముక్కు ఓ వెంకట నాగేశ్వరరావు, కటకం శెట్టి సంజీవరావు దూది మూర్తిరాజు, మెండి రాజేష్, దేశంశెట్టి శ్రీనివాస్, పిప్పళ్ళ సత్య, మేకల అజా నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు వస్తుందని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామా రావు అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవం రోజున జిల్లా ఉత్తమ ఉద్యోగ ప్రతిభ అవార్డు తీసుకున్న వెలుగు ప్రసాద్‌ని మండలం లోని రెడ్డి గణపవరం జిల్లా పరిషత్ హై స్కూల్లో పాఠశాల సిబ్బంది గ్రామస్తులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు మాట్లాడుతూ కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు వస్తుందనటానికి జూనియర్ అసిస్టెంట్ వెలుగు ప్రసాద్ ఉదాహరణ అన్నారు. పాఠశాల అభివృద్ధికి నిత్యం కష్టపడుతుంటారని కష్టపడే స్వభావని ఆయన తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్ విద్యార్థులకు పాఠశాలకు ఎన్నో రకాల సేవలు అందించారని ఆయన తెలియజేశారు. ఎన్ఎంఎంఎస్ విద్యార్థులకు సేవ చేయడంలో, శిక్షణ ఇవ్వడంలో ఎంతో కృషి చేశారని ఆయన కొనియాడారు. ప్రసాద్ తమ పాఠశాలలో పనిచేయడం జిల్లా ఉత్తమ ఉద్యోగ ప్రతిభ అవార్డు తీసుకోవడం ఎంతో గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రసాద్ భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన కోరారు.

# ఆరోగ్య కేంద్రంలో ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం



**కైకలూరు, మేజర్ న్యూస్,** కైకలూరు మండలం సీతనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు శిరీష ఆక్వా ఆధ్వర్యంలో వైరా బ్యాగ్ కంపెనీ వారి సహకారంతో సుమారుగా మూడు లక్షల విలువగల ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటురు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చే రోగులకు, ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిని డాక్టర్ కె. అన్నపూర్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ డి ఎస్ చైర్మన్, ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, కాజా రమేష్, చంద్ర, గ్రామ సర్పంచ్ పద్మావతి, గ్రామ పెద్దలు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకునికి అవార్డు



**కైకలూరు, మేజర్ న్యూస్,** స్వాతంత్ర్య దినోత్సవం పరిష్కరించుకొని జిల్లాస్థాయిలోనీ ఉన్నత విద్య శాఖ డిగ్రీ స్థాయి లో విశిష్ట సేవలు అందిస్తున్న అధ్యాపకులకు మెరిటోరియస్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ అవార్డుకు వై.వి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కైకలూరు జంతుశాస్త్ర విభాగ అధ్యాపకునికి డా.మేకల విజయ కుమార్ ఎంపికయ్యారు. ఈ పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ కె. వెర్టి సెల్వి, జిల్లా మంత్రి పార్ధసారధి సమక్షంలో అందజేశారు. డా.విజయకుమార్ ఆక్వాటిక్ టాక్సికాలజీ అండ్ ఫిజియాలజీలో పీహెచ్.డి (ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం) పూర్తిచేసి, 15 సంవత్సరాలకుపైగా బోధన, పరిశోధన రంగాల్లో సేవలందిస్తున్నారు. రెండు పరిశోధన ప్రాజెక్టులు, 38కి పైగా పరిశోధన పత్రాలు, పుస్తకాలు,40కి పైగా జాతీయ–అంతర్జాతీయ సదస్సుల్లో పత్రాల సమర్పణ జరిగింది. ప్రస్తుతం జిసిటిఏ జిల్లా కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వై. శ్రీలత మాట్లాడుతూ విజయకుమార్ కృషి వల్ల మా కళాశాల ప్రతిష్ట మరింతగా పెరిగింది. ఆయన సేవలు ఇతరులకు ప్రేరణగా నిలుస్తాయి" అని అభినందించారు. అవార్డును స్వీకరించిన సందర్భంగా డా. విజయకుమార్ ఈ గౌరవాన్ని నా విద్యార్థులు, సహచరులు, కళాశాలకి అంకితం చేస్తున్నాను. చేస్తున్నానన్నారు. గ్రామీణ విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ద్వారా తక్కువ ఖర్చుతో ఉన్నత విద్య పొందాలి" అని పిలుపునిచ్చారు.

# పంట మునిగిన ప్రాంతాలను పరిశీలించిన మాజీ డిప్యూటీ సిఎం 'కొట్టు'





**పెంటపాడు, మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం ఆగుతీగపాడు, మౌంజిపాడు, కే పెంటపాడు ప్రాంతాలలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన తాడేపల్లిగూడెం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి మాజీమంత్రి కొట్టు సత్యనారాయణ. ఈ సందర్భంలో రైతులతో ముఖాముఖి మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని ధైర్యం చెప్పారు. ప్రభుత్వం భీమా పథకాన్ని ప్రతి రైతుకి కల్పించాలని, వారిలో భీమా చేసుకునే విధంగా అవకాశాలను పునరుద్ధరించాలని సూచించారు. 2006 లోను ఇదే రీతిగా పంట పొలాలు నీట మునిగినప్పుడు సత్వర చర్యలు తీసుకున్నాము. ఎకరాకు 20 నుంచి 30 వేల రూపాయలు పంట నష్టం వాటిల్లినందున ప్రభుత్వం రైతులని ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# గత ఐదేళ్లలో ఏపీ బ్యాంకుల్లో 341 సైబర్ మోసాలు

**- ఏపీలో 2024లో 82 సైబర్ బ్యాంకింగ్ మోసాలు**
**- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం**



**ఏలూరు,మేజర్ న్యూస్:** 2020 నుంచి రాష్ట్రంలో బ్యాంకింగ్ రంగంలో సైబర్ నేరాల సంఖ్య భారీగా పెరిగిందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి వెల్లడించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో భాగంగా ఎంపీ పుట్టా మహేష్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర మంత్రి లిఖితపూర్వకంగా జవాబిచ్చారు. సైబర్ భద్రతకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ)కు చెందిన సైబర్ సెక్యూరిటీ అండ్ ఐటీ రిస్క్ గ్రూప్ నిరంతరం పర్యవేక్షణ చేస్తుందని, సైబర్ భద్రతా చట్రాన్ని బలోపేతం చేయడానికి వివిధ సర్క్యులర్లు, మార్గదర్శకాలను ఆర్బీఐ జారీ చేస్తోందని మంత్రి తెలిపారు.

ఎంప్యానెల్ చేయబడిన 200 సంస్థల ద్వారా ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం భారతీయ బ్యాంకింగ్ రంగంలోని వివిధ సంస్థల కంప్యూటర్ సిస్టమ్‌లు, నెట్‌వర్క్‌లు, వెబ్‌సైట్‌లు, క్లౌడ్ అప్లికేషన్‌లను నిరంతరం ఆడిటింగ్ చేస్తోందని, ఈ సంస్థలు గత ఐదేళ్లలో 29,751 ఆడిట్‌లను నిర్వహించాయని, ఏమైనా లోపాలు గమనిస్తే వెంటనే సంబంధిత బ్యాంకులకు తెలియ చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి గత ఐదేళ్లలో జరిగిన బ్యాంకు సైబర్ మోసాలను పరిశీలిస్తే 2020లో 36, 2021లో 59, 2022లో 98, 2023లో 66, 2024లో 82 సైబర్ నేరాలు నమోదవ్వగా, ఈ ఐదేళ్లలో ఖాతాదారులు నష్టపోయిన మొత్తం విలువ 132.97 కోట్లు అని కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి వివరించారు.

# పిఏసిఎస్ చైర్ పర్సన్‌గా స్వామి ప్రమాణ స్వీకారం

**- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొలు సుపార్థసారధి**



**ఆగిరిపల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ చైర్ పర్సన్ గా చిన్నాగిరి పల్లి గ్రామ టిడిపి పల్లగాని గంగాధర్, కమిటీ సభ్యులు ఆదివారం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సారధి మాట్లాడుతూ పల్లగాని గంగాధర్‌కి శుభాకాంక్షలు తెలిపుతూ ప్రజా సేవకు పెద్ద పీఠ వెయ్యాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మరి ముఖ్యంగా చిన్న సన్నకారు రైతులను రుణాలు ఇవ్వటానికి చైర్ పర్సన్, బ్యాంకు సిబ్బంది ఎక్కువగా దృష్టి పెట్టాలని మంత్రి సారధి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నక్కనబోయిన వేణు, ప్రధాన కార్యదర్శి కొల్లిపర సాంబశివరావు, మడుపల్లి గోపాల్, ఎస్ ఎస్ బాబు,నెరుసు సతీష్, చౌటపల్లి లక్ష్మి విక్టర్ బాబు,పామర్తి నరసింహారావు, దొండపాటి ఏసుబాబు, ఆరేపల్లి శ్రీనివాసరావు, మండవ రామకృష్ణ ప్రసాద్,తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, బ్యాంకు సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తిరగబడ్డ కెమికల్ లారీ

## - పోలీసుల స్పందనపై స్థానికుల హర్షం



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** అత్యంత ప్రమాదకరమైన కెమికల్ లోడ్‌తో వెళుతున్న లారీ ప్రమాదవసత్తు తిరగబడడంతో తక్షణమే స్పందించిన పోలీసులు ప్రమాదం జరగకుండా రక్షణ చర్యలతో పాటు సహాయ చర్యలు అందించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని రమణక్కపేట వద్ద జాతీయ రహదారిపై ఆదివారం కెమికల్ లోడుతో రాజమండ్రి వైపు వెళుతున్న ట్యాంకర్ లారీ ప్రమాదవసత్తు పంటబోదులోకి తిరగబడింది. ఆ లారీలో ప్రమాదకరమైన కెమికల్ వాయువు ఉండటం గుర్తించిన జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వెంకటేశ్వరరావు, ఎస్ఐ వి.క్రాంత్ కుమార్ తన సిబ్బందితో హుటాహుటిన యంత్రాలు తెప్పించి వెలకిలపడిన లారీని రోడ్డుపై సరైన పద్ధతిలో నిలబెట్టి ప్రమాదం జరగకుండా చేశారు. ఈ ప్రయత్నంలో ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించవచ్చని ముందుగానే గుర్తించిన పోలీస్అధికారులు జంగారెడ్డిగూడెం నుంచి ఫైర్ ఇంజన్ ని రప్పించి ఉంచారు. జోరు వానలోనూ ట్రాఫిక్ ను నియంత్రించి పెద్ద క్రేన్ల సహాయంతో కెమికల్ లారీని సురక్షితంగా రోడ్డుపై నిలబెట్టారు. ఈ విషయంలో పోలీసులు పడ్డ కష్టాన్ని గమనించిన స్థానికులు హర్షం వ్యక్తం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# పాత్రికేయునికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే 'చిర్రి'




**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాత్రికేయునికి 20వేలు ఆర్థిక సహాయాన్ని అందించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తన దాతృత్వం చాటుకున్నారు. మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు క్రోవిడి ప్రసాద్ ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో విజయవాడలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వీడియో కాల్ ద్వారా ప్రసాద్‌తో నేరుగా మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పాత్రికేయుని పరిస్థితి గమనించి అండగా నిలుస్తూ వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయంగా రూ.20వేలు అందజేశారు. అలాగే ఇంకా ఏదైనా అవసరం అయితే సహకారం అందిస్తానని ధైర్యంగా ఉండాలని అన్నారు. పాత్రికేయునికి అనారోగ్యంతో ఆసుపత్రి పాలయ్యారు అనే విషయాన్ని వాట్సాప్ గ్రూపుల ద్వారా తెలుసుకున్న శాసనసభ్యులు వెంటనే స్పందించి తన దాతృత్వం చాటుకోవడంపై మండల పాత్రికేయులు అందరూ శాసనసభ్యులు బాలరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో సందర్భాలలో ఎంతో మందికి సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు పాత్రికేయుల విషయంలో కూడా తన దాతృత్వాన్ని చాటుకోవడం మర్చిపోలేని విషయమని పాత్రికేయులు పేర్కొన్నారు.- ఇల్లు కాలిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం -మండ లంలోని రాచన్నగూడెం గ్రామానికి చెందిన మడివి రాజేశ్వరి ఇల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోవడంతో సోమవారం ఆ కుటుంబానికి రూ.10 వేలను ఆర్థిక సహాయంగా అందించారు. ఎమ్మెల్యే బాల రాజు చేసిన సహాయానికి ఆ కుటుంబంతో పాటు స్థానికులు కృతజ్ఞ తలు తెలిపారు. కష్టాల్లో ఉన్న వారిని గుర్తించి సహాయ సహకారాలు అందిస్తున్న బాలరాజుకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

# మెగా యువత సేవలు స్ఫూర్తిదాయకం : తహసిల్దార్ ఐవివి



**నర్సాపురంరూరల్,మేజర్ న్యూస్:** మెగాస్టార్ చిరం జీవి పుట్టినరోజు వారో త్సవాలు పురస్కరించుకుని అభిమానులు చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకముగా ఉన్నాయని తాసిల్దార్ ఐ వి వి సత్యనారాయణ అన్నారు. వారోత్సవాలలో భాగంగానాలుగవ రోజు సోమవారం నరసాపురం మండల చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు తెలగంశెట్టి సూర్యనా రాయణ ఆధ్వర్యంలో తెలగంశెట్టి మేరక లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన ఐడెంటి కార్డులను విద్యార్థులకు అందించారు. కేకు కట్ చేసి అభిమానులకు చిన్నారులకు పంచారు. అనంతరం స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గ్రంధి జగపతి, అభిమానులు కోపల్లి శ్రీనివాస్, పోలిశెట్టి సత్తిబాబు, గుగ్గిలపు శివరామకృష్ణ, చేన్నంశెట్టి నాగు, అయిశెట్టి చిట్టిబాబు, కొనిశెట్టి సుబ్బరాజు, గంగాధర్, తెలగంశెట్టి రాంబాబు, శ్రీను, లక్ష్మణ్, పూసలకృష్ణ,హెడ్ మాస్టర్ రపాక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల సమాఖ్య కార్యాలయంలో రక్తదానం



**నరసాపురం,మేజర్ న్యూస్ :** రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో సోమవారం మండల సమాఖ్య కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు పాల్గొని రక్తదానం చేశారు. ఏపీఎం నాగభూషణం నాయుడు, సీసీలు, వివో ఏలు, ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి దాతలు ముందుకు రావాలి





**– రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు**

**ఆకివీడు,మేజర్ న్యూస్ :** ఆకివీడు మండలం దుంపగడప గ్రామంలోని వివి గిరి ప్రభుత్వ కళాశాలలో సోమవారం ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ ఒక కోటి రూపాయల దాతృత్వంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పూజాది కార్యక్రమాలు నిర్వహించి, శంకుస్థాపనలో పాల్గొన్నారు. అనంతరం అదనపు గదుల నిర్మాణానికి ఏర్పాటుచేసిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ విద్యను నేర్చుకోవడం ద్వారానే అన్ని రంగాలలో పురోభివృద్ధి ఉంటుందని, ఈ కళాశాలకు మరింత అండగా నిలిచేందుకు ఎల్ఐసి ఒక కోటి రూపాయలు నిధులతో అదనపు గదులు నిర్మాణానికి ముందుకు రావడం వివి గిరి కళాశాలలో చదివిన ప్రతి ఒక్క విద్యార్థి రుణపడి ఉంటారన్నారు. జి ప్లస్ వన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని మళ్లీ కళాశాలలో ప్రారంభించే నాటికి పూర్తి చేసుకొని తరగతులు నిర్వహించుకోవడానికి అందుబాటులోనికి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎల్ఐసి రాజమండ్రి సీనియర్ డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ సాహు, దుంపగడప సర్పంచ్ ఎం.విశ్వేశ్వరరావు,కళాశాల ప్రిన్సిపల్ కె.సుజాత, తహసిల్దార్ ఎన్.వెంకటేశ్వరరావు, ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ లలిత్ కుమార్, డెవలప్మెంట్ ఆఫీసర్ వీర కుమార్, ఏవో ఎస్టేట్స్ రామ్మోహన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఉప్పుటేరు వద్ద ఆక్రమణల తొలగింపు, పూడికతీత పనులను జిల్లా కలెక్టర్ కలిసి ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు పరిశీలించారు. తదుపరి తాడినాడ వద్ద ఉప్పుటేరు ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న చేపల చెరువుల తొలగింపు పనులను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి,అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

# భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలి

**– ప్రజలు,అధికారులు కంట్రోల్ రూమ్**
**08816 299181 నెంబర్‌కు తెలపాలి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సోమవారం భారీ వర్షాల కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇరిగేషన్, డ్రైన్స్, వివిధ శాఖల జిల్లా అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రెండు రోజుల్లో జిల్లాలో భారీగా వర్షాలు కురియనున్న దృష్ట్యా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు సమాచారాన్ని జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలో ముంపునకు గురైన పంట పొలాలలోని నీరు బయటకు వెళ్లేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎవరైనా గర్భిణీ స్త్రీలు ఉంటే గుర్తించి ముందస్తుగా వారిని సమీప ఆసుపత్రులలో చేర్చాలన్నారు. ఎక్కడా కూడా వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. త్రాగునీరు కలుషితం కారణంగా ఏ ఒక్కరూ అనారోగ్యం పాలు కాకుండా చూడాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు జిల్లాలోని సచివాలయ సిబ్బందిని షిఫ్ట్ వారీగా విధులు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో వర్షాల కారణంగా ఎక్కడైనా పంట ముంపునకు గురైతే సంబంధిత వివ రాలు, ముంపునకు దారి తీసిన పరిస్థితులపై ఒక నివేదిక అందజేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24/7 డ్యూటీలో సిబ్బంది ఉంటారని, అత్యవసర సేవల కోసం ప్రజలు, అధికారులు కాల్ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గౌడ జాతి పరాక్రమ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్..

**– అఖిలభారత గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా దాసరి శేషు**



**లింగపాలెం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి. గీత కార్మికులకు మద్యం, బార్ల లైసెన్సులలో 10శాతం రిజర్వేషన్లు కేటాయింపుపై ధన్యవాదాలు. గౌడ జాతికే కాక బహుజన వర్గాలకే వన్నె తెచ్చిన మొట్ట మొదట బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అఖిలభారత గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు.సోమవారం ఆయన జయంతి సందర్భంగా లింగపాలెంలో మండల అధ్యక్షుడు తాళం సోంబాబు ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథులుగా హాజరైన డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు, గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ గౌడ్, రాష్ట్ర శెట్టిబలిజ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వర రావు,నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షుడు జుజ్జురి బాబ్జిలు హాజరై ముందుగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి అందరికి పంపిణీ చేశారు.అనంతరం శేషు మాట్లాడుతూ ఒక సామాన్య గీత కులంలో పుట్టిన మొట్టమొదటి బహుజన చక్రవర్తి పాపన్న గౌడ్ 12 మందితో మొదలై 12 వేల మంది గొర్రెల్ల సైన్యాన్ని ఏర్పాటు చేసి గోల్కొండ కోటను ఏలిన మహారాజు పాపన్న గౌడ్ అని అన్నారు. ఆయన ఛత్రపతి శివాజీ సమకాలికుడుగా మొగలులపై అలుపెరగని పోరాటం చేసినప్పటికీ ఆయన చరిత్ర సరైన విధంగా వ్యాప్తి చెందకపోవడం బాధాకరం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గజ్జ వెంకటేశ్వరరావు గౌడ్,కాశగాని రామారావు గౌడ్, సత్యనారాయణ గౌడ,పర్స అయ్యప్ప గౌడ్, చీలుకుబతుల వీరభద్రరావు,కొత్తపల్లి శివయ్య, భోగోలు చిన్నిలు, భోగోలు నాగేశ్వరరావు, బాధరాల కోటేశ్వరరావు, రాధాకృష్ణ,యడవల్లి రాజు, పమర్తి సుబ్బారావు,పామర్తి వెంకటేశ్వరరావు,ములగలంపాడు ప్రసాద్, కొనిచర్ల ప్రభాకర్, పామర్తి సత్యనారాయణ, నాగేశ్వరరావు గౌడ్ అధిక సంఖ్యలో గీత కార్మికులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులకు 3 బార్లకు కులాల వారి రిజర్వేషన్

**– లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక : జిల్లా కలెక్టర్ నాగరాణి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ వశిష్టా సమావేశ మందిరం నందు సోమవారం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కల్లు గీత కార్మికులకు కేటాయించిన బార్ల ఎంపిక రిజర్వేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా లాటరీ తీసి ఎంపిక చేయడం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లాకు సంబంధించిన గీత కార్మికుల కులాలైన శెట్టిబలిజలకు –2,గౌడ –1 మొత్తం మూడు బార్లను భీమవరం,తాడేపల్లిగూడెం, పాలకొల్లు పట్టణాల్లో కేటాయించడం జరిగింది. లాటరీ అనంతరం భీమవరం,తాడేపల్లిగూడెం పట్టణాలకు శెట్టిబలిజ, పాలకొల్లు పట్టణంను గౌడ కులస్తులకు కేటాయించడం జరిగింది. బీసీ కులస్తులు ఆగస్టు 20 నుండి ఆగస్టు 29 సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకోవచ్చుని,ఈ నెల 30వ తేదీన డ్రా తీసి బార్లను అలాట్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాకు ఓపెన్ క్యాటగిరి కింద కేటాయించిన 28 బార్ల మంజూరుకు ఆగస్టు 18 నుండి 26వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఆగస్టు 28వ తేదీన లాటరీ ద్వారా అలాట్ చేయడం జరుగుతుందన్నారు..లాటరీ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి కె.వి నాగలింగ ప్రభు కుమార్,సిఐలు కే ఎస్‌వికళ్యాణ్ చక్రవర్తి, కె.బలరామరాజు, భీమవరం,తాడేపల్లిగూడెం,పాలకొల్లు ఎక్సైజ్ అధికారులు, కల్లుగీత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య భద్రతకు పూర్తిస్థాయిలో భరోసా : ఎమ్మెల్యే చంటి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** పేదల ఆరోగ్య భద్రతకు పూర్తి స్థాయిలో భరోసా కల్పిస్తు న్నామనీ ఎమ్మెల్యే బడేటి చంటి చెప్పారు. అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నామనీ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుండి ఎమ్మెల్యే బడేటి చంటి వినతులు స్వీకరించారు. అనారోగ్యం తో బాధపడుతున్న ఐదుగురు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 8లక్షల, 37వేల, 707 రూపాయల విలువైన చెక్కులను అందించారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారికి బాసటగా నిలవడంతో పాటూ, నేనున్నానని ధైర్యం కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామనీ చెప్పారు. దీనిలో భాగంగానే ఎన్టీఆర్ వైద్యసేవలతో పాటూ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక తోడ్పాటు కల్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## ఆంధ్ర సరిహద్దు వరకు ఉచిత బస్ అమలు చేయాలి

**– ఎమ్మెల్యే రోషన్ కుమార్**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** తెలంగాణ వైపు వెళ్లే ప్రయాణికులకు ఎపిఎస్ఆర్‌టిసి బస్సులో ఆంధ్ర సరిహద్దు వరకు స్త్రీ శక్తి పథకం కింద టికెట్ ఉచిత సౌకర్యం కల్పించాలని శాసనసభ్యులు రోషన్ కుమార్ కోరారు. సోమవారం ఏలూరులో జరిగిన డిఆర్‌సి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రాలో స్త్రీ శక్తి పథకం ద్వారా కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో తెలంగాణకు చెందిన కొన్ని బస్ సర్వీసులు రద్దు చేస్తున్నారని ఫలితంగా ఈ ప్రాంత ప్రయాణికులు ఆసుపత్రులకు వెళ్లే రోగులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇరు రాష్ట్రాల అధికారులు సమయంతో రద్దు చేసిన బస్సులు అన్నింటినీ పునరుద్ధరించాలని రోషన్ కుమార్ ఏలూరులో కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా సమీక్ష మండలి సమావేశంలో కోరారు .అందుకు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు.

# డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఎరువుల షాపు ప్రారంభం





**నరసాపురం, మేజర్ న్యూస్:** పట్టణంలోని పీచుపాలెంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఎరువుల షాపును రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎంఎషరీఫ్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారా యుడు, మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరసాపురం ప్రాం తంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, ఆక్వాకి సంబంధించిన మందులను ఏర్పాటు చేయటం అభినందించదగ్గ విషయం అన్నారు. డీసీఎంఎస్ చైర్మన్గా చాగంటి మురళీకృష్ణ ఉండటంవల్ల మన ప్రాంతానికి ప్రభుత్వం ద్వారా ఈ ఎరువుల పాయింట్ వచ్చినట్లు వారన్నారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ మురళి కృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఎరువులకు కొరత లేదని, రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టి స్తే తప్ప ప్రభుత్వం నుండి పూర్తిగా సరుకులు అందుబాటులో ఉన్నాయ న్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు అన్ని రకాల ఎరువులను ఇక్కడ విక్రయిస్తారని తెలిపారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త కల్యాకొలను నాగ తులసీరావ్, చాగంటి పార్థసారథి, కొండేటి రామకృష్ణారావు, సీతారాంపురం సహకార సంఘం చైర్మన్ కలవకలను వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 2 బార్లు లాటరీ ద్వారా ఎంపిక



**ఏలూరు,మేజర్ న్యూస్ :** నూతన బార్ పాలసీ 2025-28 భాగంగా ప్రభుత్వం వారు కేటాయించిన (18) ఓపెన్ కేటగిరి బార్లు ,2 రిజర్వు కేటగిరి గీతకులాల బార్లు మొత్తం 20 బార్ల కు గాను స్థానిక కలెక్టరేట్లో సోమవారం కలెక్టర్ కె.వెట్రిసెల్వి 2 రిజర్వు కేటగిరి గీతకులాల బార్ల ను లాటరీ ద్వారా కేటాయించారు. జంగారెడ్డిగూడెం నగర పంచాయతి లోని బార్ ను గౌడ కులానికి, ఏలూరు మున్సిపాలిటీలోని బార్ శెట్టిబలిజ కులానికి కేటాయిం చారు. ఈ లాటరీ నందు జిల్లా మధ్య నిషేధ మరియు అబ్కారీ అధికారి ఏ.అవులయ్య,సి.ఐ ధనరాజ్,గౌడ, సెట్టిబలిజ కులానికి చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.

## తహసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తహసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ పి వి చలపతిరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు రోజుకు మూడు షిఫ్ట్ లుగా డ్యూటీలు ఏర్పాటు చేసినట్లు అయన చెప్పారు. 18వ తేదీన సీనియర్ అసిస్టెంట్ గంగరాజు,జూనియర్ అసిస్టెంట్ వర ప్రసాద్, వీఆర్వో వెంకటేశ్వరరావు 19వ తేదీన వీఆర్వోలు కె.బాలరాజు, ఆర్. రవి, మోహనకృష్ణ 20వ తేదీన డిప్యూటీ తాసిల్దార్ పాయం రమేష్, వీఆర్వోలు ఆశాబి,రామ్మూర్తి 21వ తేదీన వీఆర్వోలు ఎస్. మంగతాయారు,టి.మంగతాయారు, ఎస్. వెంకటేశ్వరరావు 22వ తేదీన వీఆర్వోలు జెనీఫర్, ఆశాబి,శ్రీరామ్ మూర్తి 23వ తేదీన వీఆర్వోలు డి.సుజాత, మున్నా,రామ్మూర్తి 24వ తేదీన సీనియర్ అసిస్టెంట్ గంగరాజు, జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, వీఆర్వో వెంకటేశ్వరరావులను నియమించినట్లు ఆయన తెలియజేశారు. అత్యవసర సమయంలో 9391361440, 9494048666, 8179444549, 9100752101 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# వైభవంగా శ్రీకృష్ణుని ఊరేగింపు

**- కోలాటాలు,డిజె సాంగ్‌లతో సాంస్కృతిక కార్యక్రమాలు**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** మండలంలోని పి అంకంపాలెంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరి ంచుకొని స్వామివారి కళ్యాణం, ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు చేసి సోమవారం అన్న సమారాధన నిర్వహించి మంగళ వాయిద్యాలు బ్యాండ్ మేళం డిజె సౌండ్ సిస్టమ్స్‌తో కోలాటాలతో నృత్య ప్రదర్శన చేస్తూ గ్రామమంతా శ్రీకృష్ణుని ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం యూత్ ఆధ్వర్యంలో యాదవులంతా ఎంతో ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ ఊరేగింపుతో గ్రామస్తులంతా స్వామివారిని చూసి, ఊరేగింపులో సాంస్కృతిక కార్యక్రమాలను చూసి మంత్రముగ్ధులయ్యారు. ఒక్కసారిగా గ్రామస్తులు అంతా పండగ శోభతో ఆనందోత్సవాలతో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట బాలు, సర్పంచ్ బుద్ద జగ్గారావు, ఉప సర్పంచ్ పాలగాని నాగరాజు, ములకాల సుబ్బారావు, కూకటి సత్యనారాయణ, నూనె మల్లారావు, ముప్వ భద్ర రావు, దగ్గు మిల్లి ఆంజనేయులు, ములకాల వెంకటేశ్వరరావు, పత్తి కోల అచ్యుత రామా రాజు, దగ్గు మిల్లి వీరబాబు యాదవ సంఘం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కారేడులో అక్రమ అరెస్టులను ఖండించిన సిపిఎం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** నెల్లూరు జిల్లా కారేడులో ఇండోసోల్ కంపెనీకి బలవంతంగా వేలాది ఎకరాల రైతుల భూములను కట్టబెట్టే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజా సంఘాలు ఇచ్చిన చలో కారేడు పిలుపుపై పోలీసుల నిర్బంధం ప్రయోగించడాన్ని, అక్రమంగా అరెస్టులు చేయడాన్ని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది.

ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి విడుదల చేస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిర్వహించ తలపెట్టిన సభకు వెళ్తున్న సిపిఎం పార్టీ, రైతు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడం అన్యాయం అన్నారు. అరెస్ట్ అయిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి .శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వి.వెంకటేశ్వర్లు, దడాల సుబ్బారావు, నెల్లూరు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, ప్రకాశం జిల్లా సిపిఎం కార్యదర్శి ఎస్.కె. మాబు, కవులు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. హరిబాబు, ఇతర సిపిఎం నాయకులు ఉన్నారని తెలిపారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా అర్నేపల్లి తిరుపతిరావు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనగణనతోపాటు కులగణనను కూడా చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు డిమాండ్ చేశారు. స్థానిక పవర్ పేట లోని కొప్పుల వేలమ్మ కళ్యాణమండపం నందు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా అర్నేపల్లి తిరుపతిరావు ఎన్నిక కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శంకర్రావు మాట్లాడుతూ బిసి జనాభా దామాషా ప్రకారం బీసీలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. బీసీలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారని ఆ ప్రకారం అమలు చేయాలని కోరారు. నూతనంగా ఎన్నికైన సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా తిరుపతిరావు మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని తనను నమ్మి తన పైన పెట్టిన బాధ్యతను తూచా తప్పకుండా కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే బడేటి చంటి ఆశీస్సులతో ఆయన అడుగుజాడల్లో బీసీ సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్టీసీ విజయవాడ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,బీసీ సంక్షేమ సంఘం నగర అధ్యక్షుడు మారగాని చంద్ర కిరణ్, మాజీ జిల్లా అధ్యక్షుడు భీమవరపు పాపారావు ,పలువురు బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి మెగా పాటల పోటీలు




**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రస్థాయి మెగా పాటల పోటీలు చిరంజీవి యువత ఆధ్వర్యం లో స్థానిక గమిని ఫంక్షన్ హాల్ లో సోమవారం ఘనంగా ప్రారంభించారు. లోటస్ విద్యా సంస్థ ప్రిన్సిపాల్ బొలిశెట్టి దేవి ప్రియ జ్యోతి ప్రజ్వలన గావించి పాటల పోటీలు ప్రారంభించారు. అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు గట్టు గోపికృష్ణ అతిథులకు స్వాగతం పలికారు. సినీ సంగీత దర్శకుడు ఆదిత్య రామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి గాయకులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి తణుకు పట్టణానికి చెందిన గాయకుడు ఆకుమర్తి రాజుకు, ద్వితీయ బహుమతి నంద్యాలకు చెందిన జె శివకుమార్ నాయుడుకు,తృతీయ బహుమతి గూడూరు కు చెందిన ఆర్ నారాయణ కు లభించింది. ఎమ్మెల్యే తనయుడు బొలిశెట్టి రాజేష్,తోట రాజా, గట్టు గోపి తదితరులు విజేతలను సత్కరించారు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుక లను పురస్కరించుకొని తాడేపల్లిగూడెం వీర మహిళలను సత్కరించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సర్పంచులు ఇతర ప్రజాప్రతినిధులు జనసేన మహిళా నాయకులను సత్కరించారు వెజ్జు రత్నకుమారి, పెంట రాజేశ్వరి, గుండుమోగుల పద్మప్రియ , బాసంశెట్టి తులసి, దేవా జ్యోతి, మద్దాల లక్ష్మీ ప్రసన్న, షేక్ చాంద్ బీబీ, గరగ విష్ణుప్రియ, కడప జమున, సోమలమ్మ, జ్యోతి,పుష్ప, రాజేశ్వరి, మధుశ్రీ, అలేఖ్య,మంగతాయారు, భారతి, విజయ, ప్రశాంతి ,దేవి తదితరులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత నాయకులు కోపల్లె శ్రీనివాస్, పుల్లా బాబి, సబ్జా సుబ్బు, మలపాక చిట్టి, రాజు నీలపాల దినేష్ ,నిమ్మకాయల యూత్ అధ్యక్షుడు కర్రి సత్యనారాయణ, అడపా ప్రసాద్, జగతా సోమశేఖర్ (పండు), మట్టా రాంబాబు, గుండుమోగుల సురేష్ పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ పర్యటనలో పాల్గొన్న ఎంపి మహేష్





**ఢిల్లీ /ఏలూరు,మేజర్ న్యూస్:** ఢిల్లీ పర్యటనకు వచ్చిన యువనేత, ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్వాగతంపలికారు. ఈసందర్భంగా పార్లమెంటు తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం ఎంపీలతో నారా లోకేష్ కొద్దిసేపు సమావేశం అయ్యారు. రాష్ట్ర,పార్లమెంట్ నియోజకవర్గాల సమస్యల గురించి చర్చించడం జరిగింది. అనంతరం రాష్ట్రానికి చెందిన పలు అంశాలపై కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీల, అశ్విని వైష్ణవ్, జైశంకర్, హర్దీప్ సింగ్ పూరి,లను కలిసి చర్చలు జరిపారు. కేంద్ర మంత్రులతో జరిగిన పలు భేటీలలో మంత్రి నారా లోకేష్ తో పాటు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ సహచర ఎంపీలు, పాల్గొన్నారు. కేంద్ర రహదారులు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌లను కలిసిన సందర్భంలో నూజివీడు రింగ్ రోడ్డు,ఆర్వోబీలు సహా ఏలూరు పార్లమెంటు పరిధిలోని పలు ప్రాజెక్టులపై ఇటీవల తాను వినతి పత్రాలు ఇచ్చిన విషయాన్ని ఎంపీ కేంద్ర మంత్రులకు గుర్తుచేసారు.

# నిర్మానుష్యంగా జాతీయ రహదారి





**– చించినాడ వశిష్ట గోదావరి నదిపై వంతెనకు మరమ్మతులు**

**యలమంచిలి,మేజర్ న్యూస్ :** మండలంలోని చించినాడ వశిష్ట గోదావరి నదిపై వంతెనకు మరమ్మతులు నిమిత్తం ట్రాఫిక్ నిలుపుదల చేయడంతో సోమవారం నుంచి జాతీయ రహదారి (216) నిర్మానుష్యంగా మారింది. నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే ఈ రహదారి వాహనాలు ఏమి తిరగకపోవడంతో జాతీయ రహదారి వెలవెలబోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంన్నారు. 17వ తేదీ సాయంత్రం వరకు కనీసం ఆటోలు కార్లు, మోటారు సైకిళ్ళు తిరిగేవని ప్రస్తుతం పూర్తి స్థాయిలో ట్రాఫిక్ నిలుపుదలచేయడంతో అత్యవసరమైన తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవలసి వచ్చిందని ప్రయాణికులకు గగ్గోలు పెడుతున్నారు. వంతెన మరమ్మతులకు సంబంధించి బేరింగ్ రీప్లేస్మెంట్ చేసి త్వరలో మరమ్మతులను పూర్తి చేసి ప్రయాణికులను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇక వంతెనపై ట్రాఫిక్ పూర్తిస్థాయిలో నిలుపుదల చేయడంతో పాలకొల్లులో వివిధ విద్య సంస్థల్లో కాలేజీలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు చించినాడ బ్రిడ్జి ఇటువైపు నుంచి అటువైపు దిండి వరకు సుమారు కిలోమీటరన్నర నడుచుకుంటూ వెళ్లారు. దిండి వైపు నుంచి బేరింగ్ రీప్లేస్మెంట్కు పనులు ప్రారంభించారు. ఈ వంతెనకు సంబంధించి ప్రతి 15 సంవత్సరాలకు ఒకసారి బేరింగ్ రీప్లేస్మెంట్ చేయాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. బ్రిడ్జి ప్రారంభంనుంచి ఇప్పటివరకు సుమారు 22 సంవత్సరాలుగా బేరింగ్ రీప్లేస్మెంట్ చేయకపోవడం వలన స్ప్రింగ్ యాక్షన్ లేకపోవడం వలన సుమారు 50 నుంచి 100 టన్నుల భారీ వాహనాలు తిరగడం వలన వంతెన పై ఒత్తిడి పెరిగి వంతెన బలహీన దశకు చేరిందన్నారు . బ్రిడ్జికి అమర్చిన బేరింగ్ సామర్థ్యం పరిశీలించడం కోసం,ఇంకా ఎక్కువ భారీ వాహనాలు తిరిగినప్పటికీ ఒత్తిడిని తట్టుకునే సామర్థ్యం గల బేరింగ్ రీప్లేస్మెంట్ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ఉగ్రరూపం దాల్చిన కొల్లేరు - మణుగులూరు వద్ద పోలీస్ పికెట్






**మండవల్లి/కైకలూరు,మేజర్ న్యూస్,** గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొల్లేరు ఉగ్రరూపం దాల్చింది. ఎగువ నుంచి వస్తున్న వరద నీరు కొల్లేరులోకి ప్రవహించటంతో కొల్లేరు సరస్సు ఉధృతంగా ప్రవహిస్తున్నది. మండవల్లిమండలం మణుగులూరు నుండి పెనుమాకులంక కు వెళ్లే రహదారి పూర్తిగా మునిగిపోయి,వరద నీరు ప్రవహిస్తున్నది. ఈ రహదారి పై రాకపోకలు పూర్తిగా నిలిపివేయడమైనది.ఏలూరు వైపు నుండి పెనుమాక లంక గ్రామానికి వెళ్లవలసిన వారు పులపర్రు మీదుగా ఆనందపురం, ఇగిలిపాక లంక,వైపు వెళ్లవలసిందిగా పోలీసులు తెలిపారు. అలాగే వాహనదారులు ఏలూరు వైపుకు వెళ్లేవారు పెద్ద యాడ్లగాడి వద్ద,అడ్డుగా ఉన్న గుర్రపు డెక్క, ప్రొక్లైన్ సహాయంతో డెక్కన్ తొలగిస్తున్నారు. వాహనదారులు చూసుకొని నెమ్మదిగా జాగ్రత్తగా వెళ్ళవలెను అని తెలిపారు.

ప్రస్తుతం మణుగులూరు వద్ద పోలీస్ టికెట్ ఏర్పాటు చేయడమైనది. జిల్లా ఎస్పీ నేతృత్వంలో శిక్షణ పొందిన,తక్షణ సహాయం కోసం ఏర్పాటుచేసిన ఈ డి ఆర్ ఎఫ్ బృందాలను ఏర్పాటు చేయటమైనదని పోలీసులు తెలియజేశారు.

# నూతన సొసైటీ చైర్మన్లు రైతు రుణమాఫీకి కృషి చేయాలి

**– రైతు నాయకులు కూనప రెడ్డి**



**నరసాపురంరూరల్,మేజర్ న్యూస్ :**సొసైటీలకు చైర్మన్‌లుగా నియమితులైన వారు రైతు రుణమాఫీ కోసం కృషి చేయా లని మండలం లోని ఎర్రంశెట్టి వారి పాలెం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, నర్సాపురం నియోజకవర్గ రైతు సమస్యల పోరాట నాయకులు కూనప రెడ్డి వీర వెంకట విజయ రంగారావు కోరారు. తొలుత నర్సాపురం మండలం,మొగల్తూరు మండలం, పట్టణ పరిధిలోని సొసైటీలకు నూతనంగా ఏర్పడిన సొసైటీ చైర్మన్ డైరెక్టర్లు లకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం ద్వారా రైతు రుణమాఫీ చేసేందుకు కృషి చేయాలని కూనపరెడ్డి సొసైటీ చైర్మన్‌లను కోరారు. రైతు సుభిక్షంగా ఉంటేనే దేశం ఆర్థికంగా బలోపేతం అవుతుంది అని, రైతుల కళ్ళల్లో వెలుగులు చూడాలంటే రైతు రుణమాఫీ తప్పదని ఆ దిశగా నూతన చైర్మన్లు డైరెక్టర్లు, కూటమి ప్రభుత్వ నేతలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకువెళ్లి సమస్యకు పరిష్కారం చూపడం ద్వారా రైతు పక్షపాతి ప్రభుత్వంగా నిరూపించు కోవాలని కూనప రెడ్డి వీర వెంకట విజయ రంగారావు విజ్ఞప్తి చేశారు.

# పాలకొల్లు పట్టణానికి 6 బార్‌లకు నోటిఫికేషన్



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** సెప్టెంబర్ 1 వ తేదీ నుండి ప్రారంభం అయ్యే నూతన బార్ పాలసీ మూడు సంవత్సరాలు ( 2025 – 2028 )కి సంబంధించి పాలకొల్లు పట్టణానికి ఓపెన్ కేటగిరీలో 6 బార్‌లకునోటిఫికేషన్ వెలువడిందని,ఆగస్టు 26వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ధరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కొక్క అప్లికేషన్ నకు రూ5లక్షల(దరఖాస్తు రుసుము) 10వేల (అప్లికేషన్ ప్రాసెసింగ్ రుసుముగా) నిర్ణయించడ మైనదని,డ్రాలో బార్ దక్కించుకున్న వారికి ఓపెన్ కేటగిరీ బార్‌కి 55లక్షల సంవత్సర రుసుముగా నిర్ణయించడమైనదనీ పాలకొల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలిపారు,ఈ పాలసీలో బార్ ఉదయం 10 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు టైమింగ్ నిర్ణయించ బడింది.బార్ లైసెన్సు ఫీజు ఆరు వాయిదాలలో చెల్లించ వచ్చు. మిగిలిన వివరాలు పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్‌లో తెలుసు కోవాలని,పాలకొల్లు అర్బన్‌లో గీత కులాల (గౌడ)కు ఒక బార్ రిజర్వ్ చేయ బడింది. సీఐ తెలిపారు మిగిలిన వివరాల కోసం ఎక్సైజ్ స్టేషన్‌కు వచ్చి తెలుసుకోవచ్చు అన్నారు.

# గుండుగొలనుకుంట సొసైటీ చైర్మన్‌గా చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకారం



**ద్వారకతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని గుండుగొలను కుంట సొసైటీ చైర్మన్‌గా అద్దంకి రామ చంద్ర శేఖర్ సభ్యులు గా పేరాం రజనీ,అబ్బూరి శ్రీనివాస్ సోమవారం ఉదయం పదవి బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, జనసేనా ఇంచార్జి దొడ్డిగార్ల సువర్ణ రాజు,ఏపూరి దాలయ్య, జి కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రేగంటి రాంబాబు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్,గ్రామ పార్టీ అధ్యక్షులు పాకలపాటి శ్రీనివాస్ రావు,పల్లి రాంబాబు, ఏఎంసి డైరెక్టర్ చిలుకూరిర్ఘూన్సీ ధనంజయ,సీనియర్ నాయకులు తుంపాటి సత్యనారాయణ,ఇమ్మడి రత్నజి,జబ్బ సత్యనారాయణ చిలుకూరి సుబ్రహ్మణ్యం, దుర్గాబాబు, పలిమెల అంజేయులు వీరంకి వెంకన్న బాబు,బొడ్డు అశోక్ మండల కూటమి నాయకులు,రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.